


Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం


సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక



శనివారం 25-04-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 313 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## బీజేపీ ఆఫీస్‌కు మల్లారెడ్డి కోడలు

### రాజకీయాల్లో హాట్ టాపిక్!!




**న్యూస్ డెస్క్, 24 ఏప్రిల్ (ఇది కద నిజం):** మేడ్చల్ రాజకీయాల్లో బలమైన పట్టున్న మల్లారెడ్డి కుటుంబం త్వరలో 'కాషాయ' కండువా కప్పుకోబోతుందా? అనే సందేహాలకు బలం చేకూర్చేలా తాజాగా ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ మంత్రి మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి గురువారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వెళ్లారు. ఈ మేరకు ఆమె బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆమె పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. వచ్చే నెలలో తమ విద్యా సంస్థల ఆధ్వర్యంలో సుమారు లక్ష మందితో నిర్వహించ తలపెట్టిన 'వందేమాతరం' ఆలాపన కార్యక్రమానికి సంబంధించి చర్చించేందుకే ఆమె వచ్చారని ప్రాథమిక సమాచారం అందుతోంది.

## తెలంగాణ ప్రభుత్వ కీలక నిర్ణయం

### ఏప్రిల్ 26న రాష్ట్ర పండుగ




**న్యూస్ డెస్క్, 24 ఏప్రిల్ (ఇది కద నిజం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం, అహింసా మూర్తి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవి జయంతి వేడుకలను ఇకపై ప్రతి ఏటా రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ అధికారిక జీవో విడుదల చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం.. ప్రతి సంవత్సరం 'వైశాఖ శుక్ల పక్ష దశమి' రోజున వాసవి మాత జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తుంది. ఈ ఏడాది ఈ పర్వదినం ఏప్రిల్ 26వ తేదీన వస్తుండటంతో, ఆ రోజున రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా వేడుకలు జరపాలని ప్రభుత్వం ఆదేశించింది.

## కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులకు భారీ ఊరట

### ఆ కేసులు కొట్టివేసిన హైకోర్టు




**న్యూస్ డెస్క్ 24, ఏప్రిల్ (ఇది కద నిజం):** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కే.చంద్రశేఖర్ రావు (కేసీఆర్), మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులకు తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. దాదాపు 15 ఏళ్ల క్రితం తెలంగాణ ఉద్యమ సమయంలో నమోదైన కేసులను న్యాయస్థానం శుక్రవారం కొట్టివేసింది.

## నిప్పుల కొలిమిలా మారనున్న తెలంగాణ

- హీట్‌వేవ్ 2.0పై హెచ్చరిక
- ఉత్తర తెలంగాణలో రెడ్ అలర్ట్
- 45డిగ్రీల దాటే ఉష్ణోగ్రతలు
- 11 జిల్లాల్లో తీవ్ర ప్రభావం
- మరికొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్
- హైదరాబాద్‌లో కూడా ఎండల తీవ్రత
- ఉక్కపోతతో ప్రజలు ఇబ్బంది
- బయటకు వెళ్లొద్దని సూచనలు
- వడదెబ్బ నుంచి జాగ్రత్తలు






**న్యూస్ డెస్క్, 24 ఏప్రిల్ (ఇది కద నిజం):** తెలంగాణలో భానుడు భగ్గమంటున్నాడు. రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు, తీవ్ర ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఇక నేటి నుంచి రాష్ట్రం నిప్పుల కొలిమిగా మారనుంది. మాడు పగిలే ఎండలు ప్రజల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తాయని వాతావరణశాఖ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఏప్రిల్ 24 నుంచి 29 వరకు రాష్ట్రంలో హీట్‌వేవ్ 2.0 తీవ్ర రూపం దాల్చనుందని 'తెలంగాణ వెదర్ మ్యాన్' హెచ్చరించారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో సూర్యుడు ప్రచండంగా మండిపోనున్నాడని.. గత కొద్ది రోజులుగా సాధారణంగా ఉన్న ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరిగి చాలా జిల్లాల్లో 45 డిగ్రీల సెల్సియస్ మార్కును తాకే అవకాశం ఉందని చెప్పారు. ఈ మేరకు ఉత్తర తెలంగాణలోని 11 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని వాతావరణశాఖ అధికారులు సైతం సూచిస్తున్నారు.

ముఖ్యంగా ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, పెద్దపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మార్క్ దాటే ఛాన్స్ ఉందని చెప్పారు. ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేయగా.. వేడి గాలి నిప్పు సెగలా తగిలే అవకాశం ఉందన్నారు. కరీంనగర్, నల్గొండ, ఖమ్మం, సూర్యాపేట, గద్వాల, వనపర్తి, సిద్దిపేట, వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఇక్కడ ఉష్ణోగ్రతలు 43 డిగ్రీల సెల్సియస్ నుంచి 44 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే అవకాశం ఉందని అన్నారు. పొడి గాలుల ప్రభావంతో ఈ ప్రాంతాల్లో కూడా సాధారణ జీవనం స్తంభించే పరిస్థితులు కనిపిస్తున్నాయనిచెప్పారు.

హైదరాబాద్ నగర పరిస్థితి కూడా ఆందోళనకరంగానే ఉందని తెలిపారు. నగరంలో ఎండల తీవ్రత పెరిగి, గరిష్ట ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల నుంచి 43 డిగ్రీ సెల్సియస్ వరకు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. సాధారణంగా ఏప్రిల్ నెలాఖరులో ఉండే వేడి కంటే ఇది చాలా ఎక్కువని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఎండ తీవ్రతకు పగటిపూట ప్రయాణాలు మానుకోవాలని సూచిస్తున్నారు. నగరవాసులు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు ఎండ నుంచి రక్షణ పొందాలని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు.

మిగతాది 2 లో..

## ఆమ్ ఆద్మీ పార్టీకి భారీ ఎదురుదెబ్బ

### బీజేపీలో చేరిన ముగ్గురు రాజ్యసభ ఎంపీలు




**న్యూస్ డెస్క్, 24 ఏప్రిల్ (ఇది కద నిజం):** ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ కీలక నేత, రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దా అధికారికంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరారు. ఆయనతో పాటు మరో ఇద్దరు ఆప్ రాజ్యసభ ఎంపీలు సందీప్ పాఠక్, అశోక్ మిట్టల్ కూడా కాషాయ కండువా కప్పుకోవడం రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది.ఈ ముగ్గురి చేరికతో ఆప్ పార్లమెంటరీ పార్టీ బీజేపీలో విలీనం అయింది. బీజేపీలో చేరిన అనంతరం రాఘవ్ చద్దా ఆప్ అధిష్టానంపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రస్తుతం ఆమ్ ఆద్మీ పార్టీ పూర్తిగా అవినీతి పరుల చేతుల్లోకి వెళ్లిపోయింది. పార్టీ సిద్ధాంతాలకు తిలోదకాలు ఇచ్చారు అంటూ వారు ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్టీలో నిజాయితీ కలిగిన వారికి చోటు లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## అన్నదాతలు అధైర్య పడొద్దు

### మాజీ మంత్రి హరీష్ రావు




**న్యూస్ డెస్క్, 24 ఏప్రిల్ (ఇది కద నిజం):** అకాల వర్షాలు, వడగండ్ల వానలతో జరిగిన పంట నష్టంపై మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదాతలు ఆందోళన చెందొద్దు, అధైర్య పడొద్దని రైతులకు అండగా ఉంటానని భరోసానిచ్చారు. పంట నష్టంపై జిల్లా కలెక్టర్, జిల్లా, నియోజకవర్గ వ్యవసాయ అధికారులతో హరీష్ రావు ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ... సిద్దిపేట అర్బన్ మండలంలో ఎక్కువ నష్టం జరిగిందని తన దృష్టికి వచ్చిందని, సిద్దిపేట నియోజకవర్గం ఎక్కడెక్కడ పంట నష్టం జరిగిందో ఆయా గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో నష్టపోయిన పంటను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఆదేశించారు.

## కవిత కొత్త పార్టీ

### పేరుపై వీడిన సస్పెన్స్

### బీఆర్ఎస్‌ను భళే ఇరికించేసిందిగా!




**న్యూస్ డెస్క్, 24 ఏప్రిల్ (ఇది కద నిజం):** తెలంగాణ మరో రాజకీయ పార్టీ పురుడు పోసుకునేందుకు సిద్ధమైంది. మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ ఏర్పాటు ప్రక్రియ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. పార్టీ ఆవిర్భావ సభ కోసం జరుగుతున్న ఏర్పాట్లలో ఒక ఆసక్తికర అంశం వెలుగులోకి వచ్చింది.

## ఆర్టీసీ జేఏసీతో సర్కార్ చర్చలు

### లిఖితపూర్వక హామీ ఇవ్వాలంటున్న కార్మికులు




**న్యూస్ డెస్క్, 24 ఏప్రిల్ (ఇది కద నిజం):** తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. శుక్రవారం సచివాలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన ఆర్టీసీ జేఏసీ నేతలతో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ భేటీలో మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని కార్మిక సంఘాల డిమాండ్లపై సుదీర్ఘంగా చర్చించారు. సమావేశం ప్రారంభానికి ముందు, సమ్మె నేపథ్యంలో మనస్తాపానికి గురై ఆత్మ బలిదానం చేసుకున్న ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతికి మంత్రులు తీవ్ర సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఏ కార్మికుడు కూడా ఆవేశంతో ప్రాణాలు తీసుకోవద్దని, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలన్నింటినీ తక్షణమే అమలు చేయాలని జేఏసీ నేతలు పట్టుబట్టారు.

## శంకర్ గౌడ్‌ది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే

### .. కేటీఆర్ ధ్వజం



**న్యూస్ డెస్క్, 24 ఏప్రిల్ (ఇది కద నిజం):** వరంగల్ జిల్లా నర్సంపేటలో ఆర్టీసి డ్రైవర్ శంకర్ గౌడ్‌ది ఆత్మహత్య కాదు.. అది ముమ్మాటికీ రేవంత్ సర్కారు చేసిన హత్యే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రెండున్నరేళ్లుగా సీఎం రేవంత్ ఆర్టీసి కార్మికులకు చేస్తున్న తీరని ద్రోహాన్ని తట్టుకోలేకే శంకర్ గౌడ్ బలవన్మరణానికి పాల్పడ్డారని అన్నారు.

2 లో

# ఆర్టీసీ జేఏసీతో సర్కార్ చర్చలు

## లిఖితపూర్వక హామీ ఇవ్వాలంటున్న కార్మికులు

న్యూస్ డెస్క్, 24 ఏప్రిల్ (ఇది కద నిజం): తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. శుక్రవారం సచివాలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన ఆర్టీసీ జేఏసీ నేతలతో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ భేటీలో మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని కార్మిక సంఘాల డిమాండ్లపై సుదీర్ఘంగా చర్చించారు. సమావేశం ప్రారంభానికి ముందు, సమ్మె నేపథ్యంలో మనస్తాపానికి గురై ఆత్మ బలిదానం చేసుకున్న ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతికి మంత్రులు తీవ్ర సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఏ కార్మికుడు కూడా ఆవేశంతో ప్రాణాలు తీసుకోవద్దని, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలన్నింటినీ తక్షణమే అమలు చేయాలని జేఏసీ నేతలు పట్టుబట్టారు.

29 డిమాండ్లపై సానుకూలత..

కార్మికులు లేవనెత్తిన 32 ప్రధాన డిమాండ్లలో 29 అంశాలకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రులు వెల్లడించారు. మిగిలిన 3 అంశాలపై అధ్యయనం కోసం కొంత సమయం కావాలని కోరారు. ప్రభుత్వం సానుకూలంగా ఉన్నామని చెబుతున్నా, జేఏసీ నేతలు మాత్రం వెనక్కి తగ్గలేదు. కేవలం మాటలతో కాకుండా, ఏయే డిమాండ్లను ఎప్పటిలోగా తీరుస్తారో లిఖితపూర్వకమైన హామీ ఇస్తేనే సమ్మెపై పునరాలోచిస్తామని స్పష్టం చేశారు. ఆర్టీసీని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇప్పటికే రూ.10 వేల కోట్ల నిధులను విడుదల చేశామని, మహిళలకు ఉచిత ప్రయాణం (మహాలక్ష్మి పథకం) వల్ల ఆర్టీసీకి పెరిగిన ఆదరణను దృష్టిలో ఉంచుకుని కార్మికులు సహకరించాలని కోరారు. ప్రభుత్వం నుంచి లిఖితపూర్వక హామీ వచ్చే వరకు తమ పోరాటం కొనసాగుతుందని కార్మిక సంఘాలు ప్రకటించడంతో, తదుపరి పరిణామాలు ఎలా ఉంటాయోనన్న ఉత్కంఠ నెలకొంది.

# ఆమ్ ఆద్మీ పార్టీకి భారీ ఎదురుదెబ్బ

## బీజేపీలో చేరిన ముగ్గురు రాజ్యసభ ఎంపీలు

న్యూస్ డెస్క్, 24 ఏప్రిల్ (ఇది కద నిజం): ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ కీలక నేత, రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దా అధికారికంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరారు. ఆయనతో పాటు మరో ఇద్దరు ఆప్ రాజ్యసభ ఎంపీలు సందీప్ పాఠక్, అశోక్ మిట్టల్ కూడా కాషాయ కండువా కప్పుకోవడం రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. ఈ ముగ్గురి చేరికతో ఆప్ పార్లమెంటరీ పార్టీ బీజేపీలో విలీనం అయింది. బీజేపీలో చేరిన అనంతరం రాఘవ్ చద్దా ఆప్ అధిష్టానంపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రస్తుతం ఆమ్ ఆద్మీ పార్టీ పూర్తిగా అవినీతి పరుల చేతుల్లోకి వెళ్లిపోయింది. పార్టీ సిద్ధాంతాలకు తిలోదకాలు ఇచ్చారు అంటూ వారు ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్టీలో నిజాయితీ కలిగిన వారికి చోటు లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా తొలగింపు..

గత కొన్ని రోజులుగా ఆప్ నాయకత్వంతో విభేదిస్తున్న రాఘవ్ చద్దాను, ఇటీవలే రాజ్యసభలో పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పదవి నుంచి ఆప్ తొలగించింది. ఈ పరిణామం జరిగిన కొద్ది రోజుల్లోనే ఆయన పార్టీ మారడం గమనార్హం. రాఘవ్ చద్దాతో పాటు మరో ఇద్దరు రాజ్యసభ ఎంపీలు కూడా బీజేపీలో చేరడంతో పార్లమెంటులో ఆప్ బలం గణనీయంగా తగ్గింది. పార్టీలో అత్యంత కీలకమైన యువ నేత బీజేపీలోకి వెళ్లడం కేజ్రీవాల్‌కు రాజకీయంగా పెద్ద సవాలుగా మారింది. దేశ రాజధాని రాజకీయాల్లో ఈ మార్పులు పెను మార్పులకు సంకేతంగా మారుతున్నాయి.

# అన్నదాతలు అధైర్య పడొద్దు

# మాజీ మంత్రి హరీష్ రావు

న్యూస్ డెస్క్, 24 ఏప్రిల్ (ఇది కద నిజం): అకాల వర్షాలు, వడగండ్ల వానలతో జరిగిన పంట నష్టంపై మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదాతలు ఆందోళన చెందొద్దు, అధైర్య పడొద్దని రైతులకు అండగా ఉంటానని భరోసానిచ్చారు. పంట నష్టంపై జిల్లా కలెక్టర్, జిల్లా, నియోజకవర్గ వ్యవసాయ అధికారులతో హరీష్ రావు ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ... సిద్దిపేట అర్బన్ మండలంలో ఎక్కువ నష్టం జరిగిందని తన దృష్టికి వచ్చిందని, సిద్దిపేట నియోజకవర్గం ఎక్కడెక్కడ పంట నష్టం జరిగిందో ఆయా గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో నష్టపోయిన పంటను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఆదేశించారు. అకాల వర్షాలకు చేతికి వచ్చిన పంట నేల పాలై ఆందోళనలో ఉన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికి ఐదుసార్లు వడగండ్ల వానలకు, ఒకసారి తుఫాన్‌తో రైతులకు పంట నష్టం జరిగిందని గుర్తు చేశారు. మామడి పండ్ల తోటలు, వరి, మొక్క జొన్న పంటలకు నష్టం జరిగి, రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. గతంలో ముగ్గురు మంత్రులు కలిసి సిద్దిపేట నియోజకవర్గంలోని ఇబ్రహీంనగర్ గ్రామంలో నష్టపోయిన పంటను పరిశీలించారు. కానీ ప్రభుత్వం నేటికీ ఏ ఒక్క రైతుకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. పంటనష్ట పరిహారం రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కొనుగోలు కేంద్రాల్లో తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు.

# బీజేపీ ఆఫీస్‌కు మల్లారెడ్డి కోడలు

# రాజకీయాల్లో హాట్ టాపిక్!!

మొదటి పేజీ తరువాయి




అయితే, మరోవైపు రాజకీయాల్లో ఇలాంటి భేటీలు కేవలం సామాజిక కార్యక్రమాలకే పరిమితం కావనే చర్చ జరుగుతోంది.

మల్లారెడ్డి ఫ్యామిలీ 'రూట్' మారుతోందా?

ఇటీవలే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల సందర్భంగా మల్లారెడ్డి తన కోడలు ప్రీతిరెడ్డితో కలిసి ప్రధాని నరేంద్ర మోడీని మర్యాదపూర్వకంగా కలిశారు. రెండు రోజుల క్రితం కూడా స్టేట్ బీజేపీ చీఫ్ ఎన్.రామచందర్‌రావుతో ఆమె భేటీ అయ్యారు. అప్పటి నుంచే మల్లారెడ్డి కుటుంబం బీజేపీలో చేరుతుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ ఊహాగానాలపై మల్లారెడ్డి ఇప్పటివరకు నేరుగా స్పందించనప్పటికీ, ఇప్పుడు ప్రీతిరెడ్డి స్వయంగా బీజేపీ ఆఫీస్‌కు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. భేటీ అనంతరం ప్రీతిరెడ్డి మీడియా ప్రతినిధులతో మాట్లాడితే.. ఇది కేవలం కాలేజీ కార్యక్రమం కోసమేనా లేక రాజకీయ రంగప్రవేశం కోసమా అన్నదానిపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.


కోడలి రాజకీయ అరంగేట్రానికి స్కెచ్..

మల్లారెడ్డి కుమారుడు భద్రారెడ్డి భార్య అయిన ప్రీతిరెడ్డి గత కొంతకాలంగా మేడ్చల్ నియోజకవర్గ పరిధిలో చురుగ్గా తిరుగుతూ ప్రజలతో మమేకం అవుతున్నారు. వృత్తిరీత్యా వైద్యురాలైన ఆమె విద్యా సంస్థల నిర్వహణలోనూ కీలక పాత్ర పోషిస్తున్నారు. మల్లారెడ్డి వయసు రీత్యా రాజకీయాలకు దూరమవ్వాలని భావిస్తుండటంతో తన వారసురాలిగా కోడలిని రాజకీయ అరంగేట్రానికి స్కెచ్ వేస్తున్నారు. ఇప్పటికే ప్రీతిరెడ్డి నియోజకవర్గంలోని పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలకు చేరువయ్యే ప్రయత్నం చేస్తున్నారు. ఆమె తన మాటతీరుతో ప్రజలను ఆకట్టుకుంటూ రాజకీయ నాయకురాలికి ఉండాల్సిన లక్షణాలను ప్రదర్శిస్తున్నారు.

# తెలంగాణ ప్రభుత్వ కీలక నిర్ణయం

# ఏప్రిల్ 26న రాష్ట్ర పండుగ

న్యూస్ డెస్క్, 24 ఏప్రిల్ (ఇది కద నిజం): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం, అహింసా మూర్తి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవి జయంతి వేడుకలను ఇకపై ప్రతి ఏటా రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ అధికారిక జీవో విడుదల చేసింది.



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

GAD – State Functions - Celebration of Vasavi Matha Jayanthi Festival as State Function every Year on "Vaisakha Shukla Paksha Dashmi - Orders – Issued.

GENERAL ADMINISTRATION (POLL.B) DEPARTMENT

G.O.Ms.No.67 Dated: 22.04.2026
Read:-

Note of O.S.D. to Chief Minister Dated: 22.04.2026.

***

ORDER:

Government has decided to celebrate Sri Vasavi Matha Jayanthi Festival as State Function of Telangana on "Vaisakha Shukla Paksha Dashmi" every year.

2. Accordingly, all the District Collectors are requested to celebrate Sri Vasavi Matha Jayanthi as State Function on "Vaisakha Shukla Paksha Dashmi" every year. This year it is falling on 26th April.

3. The Youth Advancement Tourism & Culture Department is designated as Nodal department and shall take necessary further action in the matter, duly meeting the expenditure from their budget.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

K. RAMAKRISHNA RAO
CHIEF SECRETARY TO GOVERNMENT

To
The Spl. Chief Secretary to Govt., YAT&C Department, Telangana.
All Spl. Chief Secretaries / Prl. Secretaries / Secretaries of Telangana State Secretariat.
(with a request to inform the HoD's under their administrative control)
All the District Collectors in Telangana.
The Spl. Commissioner, I & PR, Telangana, Hyderabad.
Copy to:
The Director General of Police, Telangana, Hyderabad.
The Secretary to Governor, Lok Bhavan, Hyderabad.
The Prl. Secretary to Hon'ble CM, Telangana, Hyderabad.
The O.S.D to Chief Minister.
The O.S.D to Chief Secretary.
The P.S to Chief Minister.
The P.S. to All Hon'ble Ministers, Telangana State.
The P.S. to C.S/P.S to Secretary to Govt.(Poll.) /P.S to Addl. Secretary to Govt. (Proto.)
SF/SC.
//FORWARDED BY ORDER//

SECTION OFFICER

ఏప్రిల్ 26న అధికారిక వేడుకలు..

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం.. ప్రతి సంవత్సరం 'వైశాఖ శుక్ల పక్ష దశమి' రోజున వాసవి మాత జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తుంది. ఈ ఏడాది ఈ పర్వదినం ఏప్రిల్ 26వ తేదీన వస్తుండటంతో, ఆ రోజున రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా వేడుకలు జరపాలని ప్రభుత్వం ఆదేశించింది.

జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు..

రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను కోరింది. ఈ వేడుకల నిర్వహణకు సంబంధించి యువజన సర్వీసులు, పర్యాటక సాంస్కృతిక శాఖను నోడల్ ఏజెన్సీగా ప్రభుత్వం ప్రకటించింది. ఈ కార్యక్రమాల కోసం అయ్యే ఖర్చును సంబంధిత శాఖ బడ్జెట్ నుంచే కేటాయించనున్నారు.

ఆర్యవైశ్యుల హర్షం.

వాసవి మాత జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించడం పట్ల ఆర్యవైశ్య సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. సమాజ సేవలో, వ్యాపార రంగంలో ముందుండే ఆర్యవైశ్యుల ఆత్మగౌరవాన్ని ఈ నిర్ణయం పెంపొందిస్తుందని వారు భావిస్తున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కె. రామకృష్ణ రావు పేరుతో ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రభుత్వ నిర్ణయంతో ఈ నెల 26న తెలంగాణవ్యాప్తంగా ఉన్న వాసవి దేవాలయాలు, ఆర్యవైశ్య సత్రాలలో వేడుకలు ప్రభుత్వ లాంఛనాలతో అత్యంత వైభవంగా జరగనున్నాయి.

# శంకర్ గౌడ్‌ది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే..

# కేటీఆర్ ధ్వజం

మొదటి పేజీ తరువాయి

ఆర్టీసీ సంస్థ పరిరక్షణకు, తోటి కార్మికుల హక్కుల సాధనకు ప్రాణత్యాగానికి సిద్ధపడ్డ శంకర్ గౌడ్ పార్థివదేహాన్ని నర్సంపేట డిపో వద్దకు తీసుకెళ్లి నివాళులు అర్పించేందుకు కూడా అనుమతించకపోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అని కేటీఆర్ మండిపడ్డారు. పుట్టెడు దుఖంలో ఉన్న శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులకు అండగా నిలిచిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డితోపాటు, బీఆర్ఎస్ నేతలు, ఆర్టీసీ కార్మికులు, కార్మిక సంఘాల నేతలను నర్సంపేటలో అరెస్టుచేయడం చాలా దారుణమని అన్నారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో అక్రమంగా అరెస్టు చేసిన వారందరినీ బేషరతుగా విడుదల చేయడంతోపాటు, శంకర్ గౌడ్ కుటుంబసభ్యులు, ఆర్టీసి కార్మికుల విజ్ఞప్తిమేరకు ఆర్టీసి డిపో వద్ద నివాళులు అర్పించే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ సర్కారు రాక్షసత్వం వల్ల కుటుంబ పెద్దను కోల్పోయి పుట్టెడు దుఖంలో ఉన్న శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల పరిహారం చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అలాగే శంకర్ గౌడ్ గారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి అన్నివిధాలా ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తున్నా, కనీసం సోయి లేని సర్కారు అంతులేని నిర్లక్ష్యం వల్లే ఇవాళ ఉద్యమం నాటి దృశ్యాలు, ఆత్మబలిదానాలు చేసుకునే పరిస్థితులు చూస్తున్నామని మండిపడ్డారు.

అసెంబ్లీ ఎన్నికల వేళ సవాలక్ష హామీలిచ్చిన రేవంత్ రెడ్డి కనీసం ఒక్కటంటే ఒక్కటి కూడా ఇప్పటికీ నెరవేర్చకపోవడంతోనే ఆర్టీసీ కార్మిక లోకం ఇవాళ తీవ్ర నిరాశ నిస్పృహల్లో కొట్టుమిట్టాడుతోందని కేటీఆర్ అన్నారు. ఆర్టీసీని నిర్వీర్యం చేసే కుట్రలను ఇకనైనా మానుకుని ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపి, ఇచ్చిన హామీలను, న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు.

రాష్ట్రంలో ఒకేరోజు ముగ్గురు ఆర్టీసీ డ్రైవర్లు ఆత్మహత్య ప్రయత్నాలు చేసిన సంఘటన తెలంగాణ చరిత్రలో ఓ చీకటి రోజుగా మిగిలి ఉంటుందని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో ఏకకాలంలో ఇన్ని బాధాకరమైన సంఘటనలు జరిగినా మానవత్వం లేని కాంగ్రెస్ సర్కారులో కనీసం చలనం లేకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఆర్టీసీ కార్మిక సోదరుల్లారా.. దయచేసి మనోధైర్యాన్ని కోల్పోకండి. మీ పోరాటాలకు బీఆర్ఎస్ పార్టీ పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ నిరంకుశ కాంగ్రెస్ సర్కారు, ఈ అసమర్థ ముఖ్యమంత్రి మెడలు వంచి ఆర్టీసీ కార్మికుల న్యాయమైన హక్కులను సాధించే వరకూ మనమంతా కలిసి సంఘటితంగా ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు.

# కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులకు భారీ ఊరట:

# ఆ కేసులు కొట్టివేసిన హైకోర్టు



న్యూస్ డెస్క్, 24 ఏప్రిల్ (ఇది కద నిజం): బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కే.చంద్రశేఖర్ రావు (కేసీఆర్), మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులకు తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. దాదాపు 15 ఏళ్ల క్రితం తెలంగాణ ఉద్యమ సమయంలో నమోదైన కేసులను న్యాయస్థానం శుక్రవారం కొట్టివేసింది. వివరాల్లోకి వెళితే.. తెలంగాణ మలిదశ ఉద్యమంలో భాగంగా 2011 మార్చి 10న హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విధించిన ఆంక్షలను ధిక్కరించి 'మిలియన్ మార్చ్' నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించారన్న ఆరోపణలతో అప్పట్లో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు సహా పలువురు కీలక నేతలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ కేసులపై విచారణ జరిపిన హైకోర్టు, రాజకీయ కారణాలతో, ఉద్యమ సమయంలో నమోదైన ఈ కేసులను కొనసాగించాల్సిన అవసరం లేదని భావిస్తూ వాటిని కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

సుదీర్ఘ ఊరట..

ఎన్నో ఏళ్లుగా విచారణ దశలో ఉన్న ఈ కేసుల నుంచి ఇప్పుడు విముక్తి లభించడంతో బీఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగించిన ప్రజాస్వామిక పోరాటంలో భాగంగానే తాము మిలియన్ మార్చ్‌లో పాల్గొన్నామని, ఆ సమయంలో నమోదైన కేసులు అక్రమమని నేతలు వాదిస్తూ వచ్చారు. ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో ఈ తీర్పు ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే పలువురు నేతలపై ఉన్న పాత ఉద్యమ కేసులను ప్రభుత్వం వెనక్కి తీసుకుంటున్న క్రమంలో, కోర్టు నేరుగా ఈ కేసులను కొట్టివేయడం గమనార్హం.

# కవిత కొత్త పార్టీ పేరుపై వీడిన సస్పెన్స్

# బీఆర్ఎస్‌ను భళే ఇరికించేసిందిగా!



న్యూస్ డెస్క్, 24 ఏప్రిల్ (ఇది కద నిజం): తెలంగాణ మరో రాజకీయ పార్టీ పురుడు పోసుకునేందుకు సిద్ధమైంది. మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ ఏర్పాటు ప్రక్రియ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. పార్టీ ఆవిర్భావ సభ కోసం జరుగుతున్న ఏర్పాట్లలో ఒక ఆసక్తికర అంశం వెలుగులోకి వచ్చింది, ఇది పార్టీ పేరుపై మరిన్ని ఊహాగానాలకు తావిస్తోంది. అయితే, ఆవిర్భావ సభ వద్ద ఏర్పాటు చేస్తున్న స్వాగత తోరణాలపై 'తెలంగాణ ప్రజావికాస్ సమితి' స్వాగతం అంటూ బోర్డులు వెలిశాయి. ఇప్పటి వరకు పార్టీ పేరు 'తెలంగాణ ప్రజా జాగృతి' అని ఉండవచ్చని జోరుగా ప్రచారం జరిగిన నేపథ్యంలో అనూహ్యంగా ఈ కొత్త పేరు తెరపైకి రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు ఆ పేరు టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్ కు దగ్గరగా ఉండటంతో ఆ పార్టీని ఇరకాటంలో పడిసినట్లవుతుందని పలువురు భావిస్తున్నారు.

అయితే, స్వాగత బోర్డులపై తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా గోల్కొండ కోట, కాకతీయ తోరణం డిజైన్లను పొందుపరిచారు. ఇది పార్టీ తెలంగాణ అస్తిత్వం, వారసత్వమే అజెండాగా ముందుకు వెళ్తుందని సూచిస్తోంది. ఓ వైపు సోషల్ మీడియాలో పార్టీకి 'తెలంగాణ ప్రజా జాగృతి' పేరు ఖరారైందని ప్రచారం జరుగుతుండగా, సభా ప్రాంగణంలో 'తెలంగాణ ప్రజావికాస్ సమితి' అని ఉండటంతో కార్యకర్తల్లో, రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. అసలు పార్టీ పేరు ఇదేనా లేక ఇది పార్టీ అనుబంధ విభాగమా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

# నిప్పుల కొలిమిలా మారనున్న తెలంగాణ



న్యూస్ డెస్క్, 24 ఏప్రిల్ (ఇది కద నిజం): తెలంగాణలో భానుడు భగ్గమంటున్నాడు. రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు, తీవ్ర ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఇక నేటి నుంచి రాష్ట్రం నిప్పుల కొలిమిగా మారనుంది. మాడు పగిలే ఎండలు ప్రజల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తాయని వాతావరణశాఖ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఏప్రిల్ 24 నుంచి 29 వరకు రాష్ట్రంలో హీట్‌వేవ్ 2.0 తీవ్ర రూపం దాల్చనుందని 'తెలంగాణ వెదర్ మ్యాన్' హెచ్చరించారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో సూర్యుడు ప్రచండంగా మండిపోనున్నాడని.. గత కొద్ది రోజులుగా సాధారణంగా ఉన్న ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరిగి చాలా జిల్లాల్లో 45 డిగ్రీల సెల్సియస్ మార్కును తాకే అవకాశం ఉందని చెప్పారు. ఈ మేరకు ఉత్తర తెలంగాణలోని 11 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని వాతావరణశాఖ అధికారులు సైతం సూచిస్తున్నారు.

ముఖ్యంగా ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, పెద్దపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మార్క్ దాటే ఛాన్స్ ఉందని చెప్పారు. ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేయగా.. వేడి గాలి నిప్పు సెగలా తగిలే అవకాశం ఉందన్నారు. కరీంనగర్, నల్గొండ, ఖమ్మం, సూర్యాపేట, గద్వాల, వనపర్తి, సిద్దిపేట, వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఇక్కడ ఉష్ణోగ్రతలు 43 డిగ్రీల సెల్సియస్ నుంచి 44 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే అవకాశం ఉందని అన్నారు. పొడి గాలుల ప్రభావంతో ఈ ప్రాంతాల్లో కూడా సాధారణ జీవనం స్తంభించే పరిస్థితులు కనిపిస్తున్నాయనిచెప్పారు.

హైదరాబాద్ నగర పరిస్థితి కూడా ఆందోళనకరంగానే ఉందని తెలిపారు. నేటి నుంచి నగరంలో ఎండల తీవ్రత పెరిగి, గరిష్ట ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల నుంచి 43 డిగ్రీ సెల్సియస్ వరకు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. సాధారణంగా ఏప్రిల్ నెలాఖరులో ఉండే వేడి కంటే ఇది చాలా ఎక్కువని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఎండ తీవ్రతకు పగటిపూట ప్రయాణాలు మానుకోవాలని సూచిస్తున్నారు. నగరవాసులు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు ఎండ నుంచి రక్షణ పొందాలని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. గాలిలో తేమ పెరిగి ఉక్కపోత మరింత తీవ్రమవుతుందని.. ఇది శరీరానికి మరింత అసౌకర్యాన్ని కలిగిస్తుందని అంటున్నారు. గాలిలో తేమ పెరగడం వల్ల చెమటలు పట్టడం ఎక్కువై, శరీరం త్వరగా నీరసించిపోయే ప్రమాదం ఉందని చెబుతున్నారు.

ఈ పరిస్థితుల్లో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లటం మంచిది కాదని అంటున్నారు. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడానికి మంచినీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, ఓఆర్ఎస్ వంటివి తీసుకోవాలని సూచిస్తున్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు ఎండల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు. ప్రభుత్వం కూడా అన్ని జిల్లాల కలెక్టర్లను అప్రమత్తం చేసి వడదెబ్బ బాధితుల కోసం ఆసుపత్రులలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది.

# ఎమ్మెల్సీ అనంతబాబు అరెస్ట్



న్యూస్ డెస్క్. 24,ఏప్రిల్ (ఇది కద నిజం): : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ అనంతబాబును పోలీసులు మరోసారి అరెస్టు చేశారు. రాజమండ్రిలోని తూర్పు గోదావరి జిల్లా కోర్టు వద్ద అనంతబాబును అదుపులోకి తీసుకున్న పోలీసులు, అనంతరం కాకినాడ సర్పవరం పోలీస్ స్టేషన్‌కు తరలిస్తున్నారు. ఈ ఘటనతో కోర్టు పరిసర ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గురువారం రాజమండ్రి కోర్టుకు ఎమ్మెల్సీ అనంతబాబు తన భార్య లక్ష్మీ దుర్గతో కలిసి హాజరయ్యారు. విచారణ అనంతరం బయటకు వస్తుండగా ముందుగా సిద్ధంగా ఉన్న పోలీసులు ఆయనను అరెస్టు చేశారు. ఈ అరెస్టు సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

దళిత యువకుడు, తన డ్రైవర్‌గా పనిచేసిన వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసుతో సంబంధం ఉన్న మరో కేసులో అనంతబాబును అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ముఖ్యంగా ఈ కేసులో సాక్షులను బెదిరించిన ఆరోపణలపై కాకినాడ సర్పవరం పోలీసులు కేసు నమోదు చేసి చర్యలు చేపట్టినట్లు సమాచారం. ఇప్పటికే వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఆ కేసులో అనంతబాబు గతంలోనూ అరెస్టయ్యారు. తాజాగా అదే కేసుకు సంబంధించిన సాక్షులను ప్రభావితం చేయడం, బెదిరించడం వంటి ఆరోపణలతో రెండోసారి అరెస్టు కావడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. అనంతబాబు అరెస్టుతో జిల్లాలో రాజకీయ వర్గాల్లో చర్చలు జోరందుకున్నాయి. ఈ కేసులో తదుపరి పరిణామాలు ఎలా ఉంటాయన్న దానిపై ఆసక్తి నెలకొంది.

# ఆర్టీసీ డ్రైవర్ ఆత్మబలిదానం ప్రభుత్వ వైఫల్యమే



- డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మబలిదానంపై నల్ల జై శంకర్ గౌడ్ దిగ్భ్రాంతి
- కార్మికుల సమస్యలపై కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల నిర్లక్ష్యం
- బాధిత కుటుంబానికి రూ. 1 కోటి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి
- కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి
- కార్మికులకు, బాధిత కుటుంబానికి బీజేపీ అండగా ఉంటుంది

ఇది కద నిజం: నర్సంపేట డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మబలిదానం చెందడం తీవ్రంగా కలచివేసిందని భారతీయ జనతా పార్టీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి నల్ల జై శంకర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. హక్కుల సాధన కోసం పోరాడుతూ ఒక కార్మికుడు ప్రాణాలు కోల్పోవడం సమాజానికి తీరని లోటని పేర్కొన్న ఆయన, మృతుడి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులను నిర్లక్ష్యం చేస్తే, ప్రస్తుత రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తూ కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతోందని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్లనే ఇటువంటి విషాదాలు చోటుచేసుకుంటున్నాయని, కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన మండిపడ్డారు. శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే రూ. 1 కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించడంతో పాటు వారి పూర్తి బాధ్యతలను ప్రభుత్వమే స్వీకరించాలని జై శంకర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఇదే సమయంలో బండి సంజయ్ కుమార్ కాన్వాయ్‌ను పోలీసులు అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఇలాంటి అణచివేత చర్యలను బీజేపీ సహించదని హెచ్చరించారు. కార్మికుల హక్కుల కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని, బాధిత కుటుంబానికి భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే ప్రజల తీర్పు తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు.

## మెహిదీపట్నం డిపో వద్ద బీఆర్ఎస్ నాయకులకు చుక్కెదురు

### రాజకీయ నినాదాలపై కార్మికుల ఆగ్రహం



ఇది కద నిజం: మెహిదీపట్నం ఆర్టీసీ డిపో వద్ద తమ న్యాయమైన డిమాండ్ల కోసం మూడవ రోజు కార్మికులు చేపట్టిన సమ్మె అనూహ్య మలుపు తిరిగింది. కార్మికులకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన బీఆర్ఎస్ నాయకులు ఆనంద్ గౌడ్, జీవన్ సింగ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా "సీఎం డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేయడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తమ ఆందోళనను కేవలం కార్మిక సమస్యలకే పరిమితం చేయాలని, దీనిని రాజకీయ రంగు పులమవద్దని కోరిన కార్మికులు.. బీఆర్ఎస్ నాయకుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సంఘీభావం పేరుతో రాజకీయ ప్రయోజనాల కోసం ప్రయత్నించడం సరికాదని స్పష్టం చేస్తూ, కార్మికులంతా నిరసన స్థలి నుండి దూరంగా వెళ్లిపోయారు. దీంతో సమ్మె చేస్తున్న కార్మికులు లేని చోట కేవలం రాజకీయ నాయకులు మాత్రమే మిగిలి నిరసన తెలపాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ ఘటన ఆర్టీసీ సమ్మెలో రాజకీయ జోక్యంపై మళ్లీ కొత్త చర్చకు దారితీసింది.

## మెహదీపట్నంలో 'స్వర్ణామృత ప్రాశన' పంపిణీ



ఇది కద నిజం,మెహదీపట్నం, హైదరాబాద్: గోల్కొండ సేవా సమితి, ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మెహదీపట్నంలో "స్వర్ణామృత ప్రాశన" (చుక్కల మందు) పంపిణీ కార్యక్రమం. పుష్యమి నక్షత్రాన్ని పురస్కరించుకుని స్థానిక అంబ కాలనీలో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి తల్లిదండ్రుల నుండి విశేష స్పందన లభించింది. పుట్టిన పసికందుల నుండి 16 ఏళ్ల లోపు వయస్సు గల వందలాది మంది పిల్లలకు నిర్వాహకులు ఆయుర్వేద చుక్కల మందును వేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పిల్లల్లో రోగ నిరోధక శక్తిని పెంపొందించడానికి, జ్ఞాపకశక్తి శారీరక దృఢత్వాన్ని మెరుగుపరచడానికి ఈ స్వర్ణామృత ప్రాశన ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం వరకు కొనసాగిన ఈ కార్యక్రమంలో వాలంటీర్లు పాల్గొని తగిన ఏర్పాట్లు చేశారు. తమ పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం ఈ అవకాశాన్ని కల్పించిన సేవా సంస్థలకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున ఈ సేవలు నిరంతరాయంగా కొనసాగుతాయని సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.

## బాన్సువాడలో బేతాళ స్వామి కి ఎద్దుల బండి ప్రదర్శన కుస్తీ పోటీల నిర్వహణ



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా, ఏప్రిల్ 24: కామారెడ్డి జిల్లా బాన్సువాడలో గురువారం బేతాళ స్వామి జాతరను భక్తులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నాడు కుస్తీ పోటీలు నిర్వహించారు.జాతరలో భాగంగా రైతులు, గ్రామస్తులు ఎద్దు బండ్లతో ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. రంగురంగుల చీరలతో అలంకరించిన ఎద్దు బండ్లు జాతర ప్రాంగణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంప్రదాయ వాతావరణంలో సాగిన ఈ ర్యాలీని చూసేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. మరియు శుక్రవారం నాడు కుస్తీ పోటీలు నిర్వహించారు. మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాల నుండి మల్లయోధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని ఎద్దు బండ్లకు బహుమతులు ప్రదానం చేశారు.

## అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యుడిగా గెడ్డం బుజ్జి ప్రమాణ స్వీకారం

కాకినాడ జిల్లా,ఏప్రిల్ 24 అన్నవరం : రత్నగిరిపై వెలసిన శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి సాక్షిగా రాష్ట్ర జనసేన పార్టీ సీనియర్ నాయకులు,పాయకరావుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి గెడ్డం బుజ్జి అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యుడిగా ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తనపై నమ్మకం ఉంచి ఈ గౌరవప్రదమైన బాధ్యతలను అప్పగించిన జనసేన పార్టీ అధినేత,ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, కూటమి ప్రభుత్వ పెద్దలకు,జనసేన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.తన రాజకీయ ప్రయాణంలో ప్రతి అడుగులోనూ అండగా నిలిచిన పార్టీ శ్రేణులు,అభిమానులు,కార్యకర్తలు,ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ పదవిని ప్రజాసేవకు వేదికగా తీసుకొని భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు,ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు తన శాయశక్తులా కృషి చేస్తానని వెల్లడించారు.గెడ్డం బుజ్జి ప్రమాణ స్వీకారంతో పాయకరావుపేట నియోజకవర్గం జనసేన శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.పలువురు నాయకులు,కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## వెలుగురు లెవల్ క్రాసింగ్ వద్ద రోడ్డు ఓవర్ బ్రిడ్జి పనుల పరిశీలన



ఇది కద నిజం:దక్షిణ మధ్య రైల్వే సంస్థ చేపట్టిన రైల్వే లైన్ విస్తరణ, ఆధునీకరణ పనుల్లో భాగంగా, లెవల్ క్రాసింగ్‌ల వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు, అండర్ బ్రిడ్జిలు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా, వరంగల్ జిల్లా నెక్కొండ మండలం వెలుగురు గ్రామం పరిధిలోని ఎల్సీ.69 లెవల్ క్రాసింగ్ (కి.మీ 397/24-26) వద్ద ఎలక్ట్రికల్ ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్ పనులు, ప్రతిపాదిత రోడ్డు ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి సంబంధించి శుక్రవారం అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ సామ్రాట్ రాయ్, ఎలక్ట్రికల్ ఇంజనీర్ డి. నర్సింగరావు, రైల్వే రోడ్ సెక్టార్ ప్రాజెక్ట్ భూసేకరణ నిపుణులు పి. దేవరాజు, వరంగల్ సిగ్నల్ ఇంజనీర్ పి. రామ్కీ, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ టి. రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ బ్రిడ్జ్ నిర్మాణం పూర్తయితే వెలుగురు – నెక్కొండ స్టేషన్ల మధ్య రాకపోకలు సాగించే వాహనదారులకు, ప్రజలకు రైల్వే గేటు సమస్య తప్పుతుందని అధికారులు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

## వంగలపల్లి - కరుణాపురం రైల్వే గేటు వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి కసరత్తు

### KUDA , రైల్వే అధికారుల సంయుక్త తనిఖీ



ఇది కద నిజం: దక్షిణ మధ్య రైల్వే సంస్థ చేపట్టిన రైల్వే లైన్ విస్తరణ, ఆధునీకరణలో భాగంగా, లెవల్ క్రాసింగ్‌ల వద్ద ట్రాఫిక్ సమస్యలను తొలగించేందుకు రోడ్డు ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తున్నారు. ఇందులో భాగంగా హన్మకొండ జిల్లా, ధర్మసాగర్ మండలం, కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (KUDA) పరిధిలోని వంగలపల్లి – కరుణాపురం గ్రామాల మధ్య గల నాజ.54 లెవల్ క్రాసింగ్ (కి.మీ 313/24-26) వద్ద రోడ్డు ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి రైల్వే, కుడా అధికారులు శుక్రవారం సంయుక్త తనిఖీలు నిర్వహించారు. నష్కల్ – పెండ్యాల స్టేషన్ల మధ్య ఉన్న ఈ ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం ద్వారా వాహనదారుల ఇబ్బందులు తొలగిపోనున్నాయి. ఈ కార్యక్రమంలో రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ సామ్రాట్ రాయ్, ఎలక్ట్రికల్ ఇంజనీర్ డి. నర్సింగరావు, రైల్వే రోడ్ సెక్టార్ ప్రాజెక్ట్ భూసేకరణ నిపుణులు పి. దేవరాజులతో పాటు కుడా (KUDA) అథారిటీ తరపున ఏపీఓలు (APOs) కె. శంకర్, ఆర్. శశికళ పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో భూసేకరణ మరియు సాంకేతిక అంశాలను పరిశీలించిన అధికారులు, ప్రాజెక్టును త్వరితగతిన పట్టాలెక్కించేందుకు అవసరమైన ప్రణాళికలపై చర్చించారు.

# మహిళల అక్రమ రవాణా అరికడదాం




అమరావతి ,ఏప్రియల్ 24(ఇది కద నిజం): విజయవాడ స్థానిక రైల్వే ఇన్‌స్టిట్యూట్ హాల్‌లో శుక్రవారం మహిళల రక్షణపై ట్రాఫికింగ్‌ను అరికట్టండి- రక్షణను బలోపేతం చేయండి అనే అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు, పిల్లలను లైంగిక దోపిడీ కోసం అక్రమ రవాణా (ట్రాఫికింగ్) చేయడం ఒక తీవ్రమైన సామాజిక సమస్యగా మారిందన్నారు. యాంటీ-హ్యూమన్ ట్రాఫికింగ్ చర్యల ద్వారా ఈ సమస్యను అరికట్టడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. బాధితులకు భరోసా కల్పించడం, వారికి రక్షణ కల్పించడం ఈ సమావేశం ముఖ్య లక్ష్యమని తెలిపారు. బాధితులతో, ముఖ్యంగా ట్రామాలో ఉన్న వారితో ఎలా మాట్లాడాలి, కేసులను ఎలా విచారించాలి, వారి నుంచి కీలక సమాచారాన్ని ఎలా సేకరించాలి వంటి అంశాలపై సమగ్రంగా ఈ కార్యక్రమంలో అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారన్నారు.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 126 ట్రాఫికింగ్ కేసులు నమోదయ్యాయని, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే పరిస్థితులు మెరుగ్గా ఉన్నప్పటికీ కేసుల సంఖ్యను తగ్గించడంపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. సాంకేతికతను ఎక్కువగా ఉపయోగించడంతోపాటు శక్తి యాప్, ఇతర డిజిటల్ సాధనాల ద్వారా నిందితులను త్వరగా గుర్తించడం, కేసుల విచారణను వేగవంతం చేయడం వంటి అంశాలపై చర్చించినట్లు వెల్లడించారు.

నిందితులకు శిక్ష పడేలా చేయడంలో విభాగాల మధ్య సమన్వయం పెంచుకోవడం అవసరమని, ఉద్యోగాల పేరుతో, ప్రేమ పేరుతో జరిగే మోసాలు మరియు బలవంతపు కార్మికుల అక్రమ రవాణాను అరికట్టడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ముందస్తు జాగ్రత్తలు, అప్రమత్తత ద్వారా అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించవచ్చని, ఈ సమావేశం ద్వారా అధికారులకు ఉన్నతమైన దర్యాప్తు పద్ధతులు నేర్పడమే కాకుండా రాష్ట్రంలో కేసుల తీవ్రతను తగ్గించడంపై దృష్టి పెట్టామని చైర్‌పర్సన్ పేర్కొన్నారు.

ఆర్పీఎఫ్ ఎస్పీ షణ్ముఖం మాట్లాడుతూ... మాజీ ఐపీఎస్ అధికారి పి.ఎం. నాయర్ శిక్షకుడిగా వ్యవహరించి అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో రైల్వే డివిజనల్ మేనేజర్, ఆర్పీఎఫ్ , జీఆర్పీ , మహిళా అభివృద్ధి శాఖ , చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వాడి వేడిగా రావులపాలెం గ్రామ సభ



రావులపాలెం (ఇది కద నిజం)ఏప్రిల్ 24: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం రావులపాలెం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ ప్రత్యేక అధికారి, తాసిల్దార్ బి.ముక్తేశ్వరరావు అధ్యక్షతన జరిగిన గ్రామసభ వాడివేడిగా జరిగింది. జిల్లా తెలుగు యువత అధ్యక్షులు చిలువూరి సతీష్ రాజు, మండల టిడిపి మాజీ అధ్యక్షులు గుత్తుల పట్టాభిరామయ్య, వైఎస్ఆర్సిపి జడ్పిటిసి కుడిపూడి శ్రీనివాస్ ల మధ్య వాదోపవాదాలు తారా స్థాయికి చేరాయి.

తొలుత గ్రామంలో ఎవరు ఎక్కువ అభివృద్ధి చేశారనే దానిపై చర్చ మొదలైంది.ఇరు పార్టీల నాయకులు ఒకరి తర్వాత మరొకరు వాదోపవాదాలు చేసుకుంటూ రాష్ట్రస్థాయిలో అభివృద్ధి, సంక్షేమం విషయాలపై కూడా ఆసక్తికరంగా చర్చించుకున్నారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకు గ్రామ సభలో ఈ చర్చలు కొనసాగాయి.


తొలుత తాసిల్దార్ ముక్తేశ్వరరావు మాట్లాడుతూ గ్రామసభ ఎంతో విలువైనదిని ఈ సభలో సమస్యలు చెప్పుకుంటే పరిష్కారం దిశగా చర్యలు ఉంటాయని కానీ గ్రామస్తులు అంతగా ఈ గ్రామ సభకు హాజరు కాకపోవడం విచారకరమన్నారు. అలాగే గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు,చేపట్టాల్సిన పనులు, ఆదాయ వనరులు, ఖర్చులు వంటి విషయాలను పంచాయతీ డెవలప్మెంట్ అధికారి ఎల్. దుర్గాప్రసాద్ గ్రామసభ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే గ్రామంలో ఇంకా రోడ్లు, డ్రైనేజీ వంటి చేయవలసిన పనులను పలువురు గ్రామ దృష్టికి తీసుకొచ్చారు.

ఇతర గ్రామస్తులు సంత మార్కెట్ కి వచ్చి విక్రయించడం ద్వారా అక్కడ ఎదురవుతున్న ఇబ్బందులు, అలాగే ఆసీల పాట దారులు అధిక మొత్తం వసూళ్లు వంటి అనేక విషయాలపై ఈ గ్రామ సభ లో చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ జక్కంపూడి బాలాజీ, హై స్కూల్ కమిటీ చైర్మన్ నందం వీరవెంకట సత్యనారాయణ, కొవ్వూరి వెంకట కృష్ణారెడ్డి, తోట చంద్రశేఖర్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.



# సినిమా న్యూస్


## హీరోయిన్ల జీవనశైలి చాలా ఖరీదైనది



టాలీవుడ్ గ్లామరస్ బ్యూటీ నిధి అగర్వాల్ ప్రస్తుతం ఒక సరైన బ్రేక్ కోసం ఆశగా ఎదురుచూస్తోంది. 'ఇస్మార్ట్ శంకర్' వంటి మాస్ హిట్ తర్వాత ఆమె కెరీర్ ఒక్కసారిగా ఊపందుకుంటుందని అందరూ భావించారు. కానీ, దురదృష్టవశాత్తూ ఆమె చేసిన ప్రయత్నాలేవీ ఆశించిన ఫలితాలను ఇవ్వడం లేదు. స్టార్ హీరోల సరసన అవకాశాలు దక్కించుకుంటున్నా, బాక్సాఫీస్ వద్ద అవి ఫ్లాపులుగా మిగిలిపోతుండటంతో నిధికి అదృష్టం కలిసి రావడం లేదనే చెప్పాలి. ఇటీవల ప్రభాస్ సరసన 'ది రాజా సాబ్' , పవన్ కళ్యాణ్ సరసన 'హరి హర వీర మల్లు' వంటి ప్రతిష్టాత్మక చిత్రాల కోసం ఆమె ఎంతో కష్టపడింది. అయితే, ఈ ప్రాజెక్టుల ఆశించినంత స్థాయిలో ప్రేక్షకులను మెప్పించలేకపోయాయి. దీంతో కెరీర్ స్లో అవ్వడంతో ఆమె ప్రస్తుతం కథల ఎంపికలో ఆచి తూచి అడుగులు వేస్తోంది.

ఈ క్రమంలోనే తాజాగా, ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న నిధి, ఒక హీరోయిన్ మెయింటెనెన్స్ కోసం అయ్యే ఖర్చుల గురించి సంచలన విషయాలు వెల్లడించింది. సాధారణంగా ప్రేక్షకులు వెండితెరపై హీరోయిన్ల గ్లామర్‌ను చూసి మురిసిపోతుంటారు, కానీ ఆ గ్లామర్‌ను కాపాడుకోవడానికి పడే కష్టం, ఖర్చు వేరే స్థాయిలో ఉంటాయని నిధి వివరించింది. ఒక నటి జీవనశైలి చాలా ఖరీదైనదని, కేవలం ప్రయాణాలు, వసతి, పౌష్టికాహారం, జిమ్, పార్లర్ కోసం నెలకు దాదాపు 5 లక్షల రూపాయల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుందని ఆమె తెలిపింది. ఇక ఏదైనా సినిమా ప్రమోషన్స్ లేదా ఈవెంట్లకు వెళ్లాల్సి వస్తే, ఆ ఒక్క రోజు స్టైలింగ్, మేకప్, హెయిర్ స్టైల్, ఫోటోగ్రఫీ కోసం సుమారు ఒక లక్ష రూపాయల వరకు ఖర్చు అవుతుందని చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచింది. కెరీర్ ఒడిదుడుకుల్లో ఉన్నా, ఇండస్ట్రీలో నిలదొక్కుకోవాలంటే ఈ స్థాయి ఖర్చులు తప్పవని ఆమె మాటలను బట్టి అర్థమవుతోంది.

## నితిన్‌ను ఖుషి చేసిన నాగ వంశీ



నితిన్ పుట్టినరోజు సందర్భంగా సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ వారు ఆయనతో సినిమా చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. అయితే ఆ సమయంలో ఆ సినిమాకు దర్శకుడు ఎవరు అనేది మాత్రం వారు వెల్లడించలేదు. కానీ ఈ చిత్రానికి కొత్త దర్శకుడు దర్శకత్వం వహించబోతున్నట్లు వార్తలు వినిపించాయి. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ వారు నితిన్‌తో చేయబోయే సినిమాకు ఒకరు కాదు, ఇద్దరు దర్శకులు దర్శకత్వం వహించబోతున్నట్లు తెలుస్తోంది. వారిద్దరూ కూడా కొత్త దర్శకులేనని సమాచారం.

సోము, నరి అనే ఇద్దరు కొత్త దర్శకులు ఈ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నట్లు తెలుస్తోంది. మే 4వ తేదీన ఈ సినిమాను లాంచ్ చేయనున్నట్లు, మే 6వ తేదీ నుండి షూటింగ్ ప్రారంభించనున్నట్లు సమాచారం. కేవలం 55 రోజుల్లోనే మొత్తం షూటింగ్ పూర్తి చేసే విధంగా ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి సురేష్ బొబ్బిలి సంగీతం అందించబోతున్నట్లు సమాచారం. ఇక నితిన్‌తో నాగ వంశీ ఏ జానర్‌లో చిత్రాన్ని నిర్మిస్తాడు అన్న విషయంపై ఇండస్ట్రీ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. ప్రస్తుతం నితిన్ వరుస ఫ్లాప్‌లలో ఉన్నాడు. మరి ఈ నటుడికి నిర్మాత నాగ వంశీ ఏ స్థాయి విజయాన్ని అందిస్తాడో చూడాలి.

## శ్రీలీల బాలీవుడ్ ఎంట్రీకి చిక్కులు



'పెళ్లి సందడి' సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన శ్రీలీల.. అనతి కాలంలోనే స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. దీంతో బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లు అందుకుంటూ మోస్ట్ వాంటెడ్ హీరోయిన్స్ లిస్ట్‌లో చేరిపోయి బాలీవుడ్‌లో కూడా ఆఫర్ అందుకున్న విషయం తెలిసిందే. కార్తీక్ ఆర్యన్ హీరోగా నటిస్తున్న 'ఆషిఖీ3'లో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్నట్లు ప్రకటన కూడా వచ్చింది. అనురాగ్ బసు తెరకెక్కిస్తున్న ఈ చిత్రం అనౌన్స్ చేసి ఇప్పటికే రెండేళ్లు అవుతున్నా ఇప్పటి వరకు విడుదలకు నోచుకోలేదు. ఈ మ్యూజికల్ రొమాంటిక్ డ్రామాతో హిందీలో కూడా శ్రీలీల తన మార్క్‌ను సెట్ చేసుకుంటుంది అని ఎక్స్‌పెక్ట్ చేసి ఫ్యాన్స్‌కు 'ఆషిఖీ 3' ఎప్పటికప్పుడు నిరాశే మిగుల్చుతుంది. ఇక ఈ ఏడాది అయిన విడుదల అవుతుందేమో అని ఆశ పడగా.. ఈ చిత్రం కేవలం 40% షూటింగ్ మాత్రమే పూర్తి చేసుకుందని దర్శకుడు అనురాగ్ బసు తాజాగా చెప్పడంతో.. ఈ ఏడాది కూడా శ్రీలీల బాలీవుడ్ ఎంట్రీ ఆగినట్లే అని అర్థం అవుతుండగా.. ఫ్యాన్స్ నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు

## 'పెద్ది' రిలీజ్ తేదీ ఫిక్స్

### మరోసారి అఖిల్ వెనక్కి తగ్గక తప్పదా?




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సనా కాంబినేషన్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న చిత్రం 'పెద్ది'. 'ఆర్ఆర్ఆర్' వంటి గ్లోబల్ హిట్ తర్వాత చరణ్ నటిస్తున్న సినిమా కావడంతో దీనిపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన అతిలోక సుందరి శ్రీదేవి తనయ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండటం విశేషం. జగపతి బాబు, కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, దివ్యేందు శర్మ, సాయి కుమార్ వంటి స్టార్స్ ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వస్తున్న ఈ సినిమా వాస్తవానికి ఏప్రిల్ 30న విడుదల కావాల్సి ఉంది. కానీ, షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులలో జాప్యం కారణంగా ఈ సినిమాను జూన్ నెలకి వాయిదా వేస్తున్నట్లు చిత్ర యూనిట్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం.. మేకర్స్ చివరకు జూన్ 25ను ఫైనల్ చేసినట్లు టాక్.

అయితే, 'పెద్ది' రాకతో మరో సినిమాకు చిక్కులు వచ్చి పడ్డాయి. మే 1న విడుదల కావాల్సిన 'లెనిన్' చిత్రం అప్పట్లో 'పెద్ది' కోసమే వాయిదా పడి జూన్ 26ను తన డేట్‌గా లాక్ చేసుకుంది. ఇక ఇప్పుడు 'పెద్ది' జూన్ 25న వస్తుందనే వార్తలతో, 'లెనిన్' టీమ్ మళ్ళీ డైలమాలో పడింది. గ్లోబల్ స్టార్ సినిమాతో పోటీ పడటం రిస్క్ కాబట్టి, 'లెనిన్' మరోసారి వాయిదా పడటం దాదాపు ఖాయమని ఇండస్ట్రీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఈ విషయం తెలిసిన నెటిజన్లు పాపం అఖిల్ అని అంటున్నారు. కాగా.. ఈ సినిమా గురించి మరో ఇంట్రెస్టింగ్ వార్త నెట్టింట హల్చల్ చేస్తోంది. ఇందులో ఒక అదిరిపోయే ఐటమ్ సాంగ్ ఉంటుందని, అందుకోసం చాలా మంది భామల పేర్లు పరిశీలించిన చిత్ర బృందం, చివరకు శృతి హాసన్ను ఖరారు చేసినట్లు పుకార్లు వినిపిస్తున్నాయి. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో, ఈ ఐటమ్ సాంగ్ రేంజ్ మరో లెవల్‌లో ఉంటుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం, సమ్మర్ సీజన్ చివరలో బాక్సాఫీస్ వద్ద పెద్ద సునామీ సృష్టించేందుకు సిద్ధమవుతోంది.